జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 28 నవంబర్ 2025 పేజీలు : 14





2 లో..

## పెన్షన్లు సకాలంలో చెల్లించాలి

# గ్రామపంచాయతీ ఎన్నికలకు
# అన్ని ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలుగా నియమితులైన ఐఏఎస్ అధికారి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కొర్రా లక్ష్మి

ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి నల్గొండ కలెక్టరేట్ కు రాగా జిల్లా కలెక్టర్ పూల మొక్కతో స్వాగతం

క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలన

2 లో..





### స్థానిక ఎన్నికలలో స్టేజ్ 2
## అధికారులు నిష్పక్షపాతంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**ఆలేరు నవంబర్ 26( ప్రజా జ్యోతి)**

స్థానిక ఎన్నికలలో స్టేజ్ 2 అధికారులు నిష్పక్షపాతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన స్థానిక సంస్థల స్టేజ్ 2 అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీ కోసం ప్రత్యేకంగా ఒక స్టేజి టు రిటర్నింగ్ అధికారిని...మిగతా 2లో

## ఐకెపి కేంద్రం ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**ఆలేరు నవంబర్ 26 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ఎంత పూర్తయిందని మార్కెట్లో కొనుగోలు చేయవలసిన దాన్యం ఎంత ఉందని నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కూడా వేగవంతం చేయాలని ఇంత లేటు అయిన కూడా రాత్రి వేళలో లైట్ల వెలుతురు ద్వారా ఏర్పాటు చేసుకొని కాంట ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఆంజనేయులు, సీఈవో వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు

## ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన మిషన్ భగీరథ అధికారులు

**కృష్ణా జలాల పైప్ లైన్ లీకేజీ మరమ్మతులు పూర్తి**

నాంపల్లి, నవంబర్ ,27(ప్రజా జ్యోతి):మండలంలోని మెల్లవాయి గ్రామంలో దాదాపు నెల రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మిషన్ భగీరథ నీళ్లు రాక ఇబ్బంది పడుతున్న ప్రజలు... పట్టించుకోని అధికా రులు పై ప్రజాజ్యోతి శీర్షికలో వచ్చిన కథనానికి మిషన్ భగీరథ అధికారులు స్పందించి ఎట్టకేలకు గురువారం మరమ్మ త్తులు పూర్తి చేశారు. దీంతో సుదీర్ఘకాలంగా మిషన్ భగీరథ నీళ్ల కోసం బాధపడుతూ ఇబ్బ ంది పడ్డ, ఎదురుచూస్తున్న ప్రజ లకు నేటి నుండి మంచినీళ్లు సరఫరా పునరుద్ధించ ˇబడుతుం డడంతో సంతోషం వ్యక్తం చేశారు.






2 లో..

## ప్రతి ఉద్యోగి ఎన్నికల ప్రక్రియలో పూర్తి నిబద్ధతతో పనిచేయాలి

స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్

## ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు

స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు

సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

9 లో..



# పెన్షన్లు సకాలంలో చెల్లించాలి : మాజీ ఎంపీటీసీ



కొండమల్లేపల్లి, నవంబర్ 27,(ప్రజాజ్యోతి):

లబ్ధిదారులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్లు సకాలంలో మంజూరు చేయాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు బొడ్డుపల్లి సైదులు అన్నారు.దేవరోని తండాకు చెందిన ఓ యువకుడు గుమ్మడవెల్లి, దేవరోని తండాలలో తపాల సిబ్బంది పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేయడం లేదని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గురువారం గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో తపాల సిబ్బంది జహంగీర్, వందమంది పెన్షనుదారులతో సమావేశం నిర్వహించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి నెలా పెన్షన్ లబ్ధిదారులందరికీ ఎటువంటి అంతరాయం లేకుండా చెల్లేలాగా చర్యలు తీసుకోవాలని తపాల సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బోడ యాదయ్య యాదవ్, బచ్చునబోయిన శ్రీనివాస్ యాదవ్, మైబూ, ఆదిరాల ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో స్టేజ్ 2 అధికారులు నిష్పక్షపాతంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

నియమించడం జరుగుతుందని వారు వారికి కేటాయించిన గ్రామపంచాయతీలో ఎంపీడీవో మరియు సహాయక జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణలో మిగిలిన ఎన్నికల ప్రక్రియలను పూర్తి చేయాలని అన్నారు  మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ని పరిశీలించడం, గ్రామపంచాయతీ సందర్శించి పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు పోలింగ్ రోజు పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించాలని, సర్పంచు మరియు వార్డు మెంబర్ల ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించే బాధ్యత స్టేజి టు అధికారుల దేనని అన్నారు. అంతే కాకుండా ఉప సర్పంచ్ ఎన్నికను కూడా స్టేజ్ టు అధికారులే నిర్వహించాలని తెలిపారు. స్థానిక సంస్థల్లో ఎక్కువ మెజారిటీ కాకుండా చాలా దగ్గరగా మెజార్టీలు ఉంటాయి కాబట్టి చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, శిక్షణాధికారులు దూడల వెంకటేష్, ఎం తిరుపతిరెడ్డి కార్యాలయ సిబ్బంది, స్టేజ్ టు అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

సంస్థాన్ నారాయణపురం,
నవంబర్ 27, (ప్రజాజ్యోతి) : గ్రామపంచాయతీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలని జెడ్పి సీఈవో శోభారాణి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోనీ రైతు వేదికలో గురువారం స్టేజి టు ఆర్వోల ఎన్నికల నిర్వహణ శిక్షణ కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మూడో విడత లో ఈ మండలంలో ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం 36 మంది స్టేజి 2 ఆర్ఓలకు మాస్టర్ శిక్షకుల ద్వారా శిక్షణ ఇచ్చారు. ఎన్నికల్లో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించాలని సీఈఓ శోభారాణి సూచించారు. అనంతరం వారికి ఎన్నికల నిర్వహణ వివరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎంపీ ఓ నరసింహారావు, మాస్టర్ శిక్షకులు నరేందర్ రెడ్డి, యాదిరెడ్డి స్టేజి 2 అధికారులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి**

**నల్గొండ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలుగా నియమితులైన ఐఏఎస్ అధికారి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కొర్రా లక్ష్మి**

**ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి నల్గొండ కలెక్టరేట్ కు రాగా జిల్లా కలెక్టర్ పూల మొక్కతో స్వాగతం**

**నార్కెట్ పల్లి, చిట్యాల మండలం వెల్మినేడు గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలన**





నల్గొండ నవంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలుగా నియమితులైన ఐఏఎస్ అధికారి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కొర్రా లక్ష్మికి వివరించారు. గురువారం గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి నల్గొండ కలెక్టరేట్ కు రాగా జిల్లా కలెక్టర్ పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలకురాలుకు వివరిస్తూ మొదటి విడత నామినేషన్ల స్వీకరణ మండలాలు, నామినేషన్ల ఏర్పాట్లు, ఆర్వో,ఏ ఆర్వోల నియామకం, సిబ్బంది, ర్యాండమైజేషన్, శిక్షణ, సూక్ష్మ పరిశీలకుల నియామకం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అన్ని వివరాలను తెలియజేశారు. అంతేకాక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఎన్నికల కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఇతర నివేదికలను ఎప్పటికప్పుడు టి పోల్ ద్వారా పంపిస్తున్నామని తెలిపారు. అదే విధంగా సూక్ష్మ పరిశీలకుల నియామకానికి సంబంధించిన వివరాలను, పోలింగ్ కేంద్రాలు, సౌకర్యాలు తదితర వివరాలను అనంతరం ఎన్నికల పరిశీలకురాలు కొర్ర లక్ష్మి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ లతోకలిసి నార్కెట్ పల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని, అనంతరం చిట్యాల మండలం, వెలిమినేడులో గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ వద్దకు వెళ్లి అక్కడ నామినేషన్ పత్రాలు, నామిషన్లు వేసే సందర్భముగా అభ్యర్థులు పాటించవలసిన సూచనలు, ఇతర నియమ నిబంధనల కాఫీలు, నామినేషన్ పత్రంతోపాటు సమర్పించాల్సిన ధ్రువపత్రాల వివరాలు పరిశీలించడమే కాకుండా హెల్ప్ డెస్క్ లోని సిబ్బందితో మాట్లాడారు. అనంతరం నామినేషన్ల స్వీకరించే ఆర్ ఓ గదులను, మెటీరియల్ ను, ఇతర ఏర్పాట్లను పరిశీలించి నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అనుసరిస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకుని ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లాకు గ్రామపంచాయతీ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన ఆదిత్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా అబ్జర్వర్ల నోడల్ అధికారి, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, తదితరులు పరిశీలకుల వెంట ఉన్నారు.

# ప్రతి ఉద్యోగి ఎన్నికల ప్రక్రియలో పూర్తి నిబద్ధత తో పనిచేయాలి

**స్థానిక సంస్థల ఇంచార్జ్  అదనపు కలెక్టర్ నారాయణ అమిత్**

నల్గొండ నవంబర్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి ): ప్రతి ఉద్యోగి ఎన్నికల ప్రక్రియలో పూర్తి నిబద్ధత తో ఎన్నికలు సజావుగా సాగే విధంగా పనిచేయాలని స్థానిక సంస్థల ఇంచార్జ్  అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ ఉద్యోగులు, పంచాయతీరాజ్ ఉద్యోగులుకు గ్రామపంచాయతీ ఎన్నికల నియమావళి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు తమ విధులను సమయపాలనతో ,బాధ్యతతో నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నియమావళిలో బ్యాలెట్ పేపర్లను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. యాప్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, టీములు, జోనల్ ఆఫీసర్లు పూర్తి బాధ్యతతో పనిచేయాలని, పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే వరకు వాహనాలను సమకూర్చుకోవాలని, మ్యాన్ పవర్ ని కూడా ఏర్పాటు చేసుకోవాలని, సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసుకోవాలని, ఉద్యోగులు పరస్పర సహకారంతో ఎన్నికల విధులను నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ వెంకటాద్రి, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఆలేరు మండలంలో పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు






**ఆలేరు నవంబర్ 26 (ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్లగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా దూసరి స్వప్న మురలీధర్, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, శరాజుపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాంతి మధు ,లను పార్టీ నాయకులు గ్రామాలలో సమావేశం నిర్వహించి పార్టీ అభ్యర్థులుగా ప్రకటించారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడు లాగా పనిచేసి తమ గెలుపుకు సహకరించాలని అభ్యర్థులు కోరారు.

# సమస్యల పరిష్కారానికి మానవ హక్కుల సమితి వినతి

## సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

## సమాచార మానవహక్కులా సమితి సభ్యులు

**నాగార్జునసాగర్ నవంబర్ 27 ప్రజా జ్యోతి**




నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలంటూ సమాచారహక్కు మానవహక్కు లా సమితి సభ్యులు నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.సమాచారహక్కు మానవహక్కు లా సమితి రాష్ట్ర కోశాధికారి గొట్టిముక్కల శివశంకరా చారి మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా కోతుల బెడద అధికమైందని,కోతుల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారని,నందికొండ మున్సిపాలిటీ లో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ను వెంటనే వినియోగం లోకి,తీసుకురావాలని,మూలనపడ్డ చెత్త సేకరణ వాహనాలను తక్షణమే వినియోగం లోకి,తీసుకురావాలని,పారిశుధ్య కార్మికులకు రావలసిన ఐదు నెలల జీతభత్యాలను సైతం త్వరితగతిన అందించాలని తమ సంస్థ తరపున నందికొండ మున్సిపల్ కమిషనర్ చింత వేణుకు వినతి పత్రం అందజేశామని తెలిపారు.ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి కోతుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నత అధికారులకు నివేదిక సమర్పిస్తామని,మున్సిపల్ ఆఫీస్ లో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ను సైతం త్వరితగతిన అందుబాటులోకి తెస్తామని,చెత్త సేకరణ వాహనాలను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు.పారిశుద్ధ్య కార్మికులకు అందవలసిన ఐదు నెలల జీతాల విషయమై స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డికి పారిశుద్ధ్య కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశామని ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి కార్మికులకు జీతాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు మానవ హక్కు ల సమితి రాష్ట్ర కోశాధికారి జి శివశంకరాచారి, దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జి ఐద్రి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చౌరస్తాలో సూర్యకిరణ్ జన్మదిన వేడుకల సందడి

**మోత్కూర్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ తుంగతుర్తి శాసన సభ్యులు, మందుల సామేలు, తనయుడు, టీపీసీసీ నాయకులు, మందుల సూర్య కిరణ్, జన్మదినోత్సవాన్ని పట్టణ కాంగ్రెస్ కమిటీ ఘనంగా నిర్వహించింది. మోత్కూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి సూర్య కిరణ్, కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సూర్య కిరణ్, పార్టీ పట్ల



చూపుతున్న నిబద్ధత, యువతలో నింపుతున్న ఉత్సాహం, ప్రజా సమస్యలపై చూపుతున్న స్పందనలను అభినందించారు. కార్యకర్తలు మరింత ఉత్తేజంగా నినాదాలు చేస్తూ, పుట్టినరోజు వేడుకను ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. వేడుకలో పలువురు కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ సభ్యులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):**




జరుగబోయే సర్పంచ్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి కోరారు. పోచంపల్లి మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతరం పోరాడుతున్నదని, తమ ప్రతినిధులు అవినీతి లేకుండా గ్రామాల అభివృద్ధికి పనిచేశారని పేర్కొన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, అమలుకాని హామీలకు ప్రజలు లోనుకాకుండా ప్రజా ఉద్యమాల నుంచి వచ్చిన అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు గూదూరు అంజిరెడ్డి, ప్రసాద్, విష్ణు, మధు, జ్యోతి, జంగయ్య, కృష్ణారెడ్డి, భిక్షపతి, సామజంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెక్యులర్ భావాలు కలిగిన అభ్యర్థులకే సిపిఎం పార్టీ మద్దతు

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, మల్లు నాగార్జున రెడ్డి**

**తుంగతుర్తి, నవంబర్ 27, (ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాదానికి వ్యతిరేకంగా పనిచేసే సెక్యులర్ భావాలు కలిగిన వారికి సిపిఎం పార్టీ మద్దతు ఇస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం తుంగతుర్తిలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ శాఖ ఉన్న గ్రామాల్లో పోటీ చేస్తుందని మిగతా చోట్ల మతతత్వానికి వ్యతిరేకంగా సెక్యులర్ భావాలు కలిగిన వ్యక్తులకు మద్దతిస్తుందని అన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ విధానాలకు అనుకూలంగా బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేద మధ్యతరగతి వర్గాలపై భారాలను మోపే విధానాలను అవలంబిస్తుందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పు నిరుద్యోగ సమస్యను తెచ్చిపెడుతుందని నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ ధరలను వంట గ్యాస్ ధరలను ఇప్పటికే అనేకసార్లు పెంచిందని తమకు అనుకూలంగా లేని ఓట్లను తొలగిస్తూ అక్రమ పద్ధతిలో వివిధ రాష్ట్రాలలో ఎన్నికల్లో గెలుస్తుందని అన్నారు, ప్రజల హక్కుల కోసం పోరాడే కమ్యూనిస్టు నాయకులను ప్రజాతంత్ర వాదులను మేధావులను నక్సలైట్ల పేర్లతో కాల్చి పడేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో యువత మరియు మహిళా భద్రత లేకుండా పోయిందని అందుకే ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని పూర్తిగా రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్, గడ్డం ఎల్లయ్య, బోనాల వెంకన్న, జోగులూరి దేవరాజు, మడిపల్లి యాదగిరి, ఉప్పుల సోమయ్య, జాజుగాల్ల ముత్తయ్య, నాగయ్య, శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.



# రూపాయి ఇస్తేనే లారీ వస్తదట

ధాన్యం కొనుగోలు చేయండి సారు

15 రోజులైనా వడ్లు

తీసుకోవడం లేదు

పైసలు ఇవ్వకుంటే

కొనుగోలు చెయ్యం

ఐకెపి కేంద్రం వద్ద

మంచినీళ్లు కరువు

మ్యాచర్ మిషన్ ఎక్కువగా

చూపిస్తుంది




**ఆలేరు నవంబర్ 26 (ప్రజా జ్యోతి)**

ఆరు కాలం కష్టం చేసి వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే రైతులను అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శరాజిపేట గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి నెలరోజులు అవుతున్నప్పటికీ దాన్ని మాత్రం కొనుగోలు చేయడం లేదు అధికారులు చుట్టూ చూపుగా వచ్చి పోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజులకు ఒకసారి వ్యవసాయ గ్రామ విస్తరణ అధికారి వచ్చి మ్యాచర్ చూసి రావడంలేదని వదిలేసి వెళుతున్నారు. పది రోజుల నుండి రోజు విపరీతంగా ఎండలు కొడుతున్నప్పటికీ వడ్లు ఎండబోసి మిషన్ ద్వారా పట్టినప్పటికీ మ్యాచర్ ఎక్కువగా చూపించడం మిషన్ పనిచేయడం లేదని ఎన్నోసార్లు రైతులు అందరు కలిసి అధికారులకు చెప్పిన మిషన్ పనిచేస్తుందని మీరే వడ్లు పచ్చిగా ఉండేటట్లు చేస్తున్నారని రైతుల మీద మండిపడుతున్నారు. 15 రోజుల నుండి సన్న ధాన్యం ఎండబోసి మ్యాచర్ తీయమని చెప్పితే నాలుగు రోజుల నుండి అధికారులు రాకపోవడంతో ఒక్క దగ్గరగా కుప్ప పోయడంతో మళ్లీ ఎండ పోయవలసిన పరిస్థితి నెలకొంది. తీరా ధాన్యం కొనుగోలు చేసి బస్తాలు నింపి లారీలకు ఎక్కించేందుకు లారీల కురద ఉందని అందుకు బస్తకు ఒక రూపాయి చొప్పున ఇవ్వాలని చెప్పడంతో రైతులు ఎందుకు ఇవ్వాలి బస్తకు రూపాయి అని ప్రశ్నించగా లారీలు రావు అని ముక్కు సూటిగా రైతులకు అధికారులు చెబుతున్నారు. వడ్లు ఆరబోయాలంటే ఒక కూలి మనిషికి 500 రూపాయలు 15 రోజులకు 7500 రూపాయలు కట్టవలసిన పరిస్థితి ఉంది. ఈ కొనుగోలు కేంద్రం మహిళా సంఘాలకు అప్పగించడంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు చీరలు పంపిణీ చేయడం దృష్టిలో ఉంచుకొని అక్కడ ఉండే లీడర్లు చీరలు ఇవ్వడానికి వెళ్తున్నారే తప్ప రైతుల బాధలు అర్థం చేసుకోవడం లేదు. 15 రోజులు ధాన్యం దగ్గర కాపు కాస్తున్న ఎండలు విపరీతంగా కొడుతున్న తాగడానికి మంచినీళ్లు కూడా లేకపోవడం బాధాకరం ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉప్పు రేణుక శరాజిపేట రైతు**



వారం రోజులుగా ధాన్యం కుప్పల చుట్టు తిరుగుతున్న అధికారులు మాత్రం కొనుగోలు కేంద్రం వద్దకు రాకపోవడం ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల అధికారులను రైతులు ఏమిటని ప్రశ్నిస్తే లారీల కొరత ఉంది పది రోజులు ఆగండి అప్పుడు పంపిస్తాం ఇప్పుడు మీరు ఎక్కడికైనా వెళ్తున్నారా ఇక్కడే ఉండండి అని సమాధానం చెబుతున్నారు. ధాన్యం కోయడానికి చాలా బాధపడ్డాము అమ్ముదామంటే హరిగోశ పడుతున్నాము గన్ని బ్యాగుల కొరత కూడా ఉంది కొనుగోలు కేంద్రం వద్దకు అధికారుల రావడానికి ముఖం చాటేస్తున్నారు.

అధికారులు సమయపాలన పాటించడం లేదు

**మొరిగాడి నర్సింలు శారాజిపేట రైతు.**



అధికారులు రాత్రిపూట వచ్చి చూసుకొని వెళ్తున్నారు అందరూ చూడడానికి మాత్రం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చి మ్యాచర్ వస్తలేదని చెబుతున్నారు. నాలుగు రోజులు ధాన్యం ఆరబెట్టాను మ్యాచర్ చూస్తే ఎక్కువగా చూపిస్తుంది. మిషన్ ప్రాబ్లం గా ఉండడంతో మ్యాచర్ ఎక్కువ చూపిస్తుంది. ఈ విషయంపై ఆరా తీస్తే అధికారులు దురుసుగా మాట్లాడుతున్నారు. మ్యాచర్ 22 వస్తే కొందరి కొందరివి తీసుకుంటారు. కొందరివి తీసుకుంట లేరు మొఖం చూసి బొట్టు పెడుతున్నట్టు అనిపిస్తుంది. అధికారులు వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**కొనుగోలు కేంద్రంలో నీళ్ల కరువు**

**చంద్రకళ శారాజిపేట రైతు**



కొనుగోలు కేంద్రం ప్రారంభించి నెలరోజులవుతున్నప్పటికీ రైతులకు మాత్రం మంచినీళ్లు కరుగున్నాయి. ఏమిటి అని అధికారులను అడిగితే ఇంటి దగ్గర నుండి మంచి నీళ్లు తెచ్చుకోవాలి. అని అధికారులు సమాధానం చెబుతున్నారు. లారీల కొరత ఉంది బస్తకు ఒక రూపాయి అదనంగా ఇస్తే లారీలు వస్తాయి లేకుంటే రావు కొన్ని రోజులు సమయం పడుతుంది అని సమాధానం చెబుతున్నారు. ఇప్పటికైనా లారీల కొడత లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## సర్పంచ్ పదవికి అర్హతలు ఇవే..

**-పూర్తిగా తెలుసుకుని బరిలో దిగండి..**

**-పోటీ చేసే అభ్యర్థికి మార్గదర్శకాలు**

నిడమనూరు,నవంబర్ 27(ప్రజాజ్యోతి):గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. సర్పంచ్ స్థానాలకు పోటీ చేసే ఆశావహులకు మార్గ దర్శకాలు ఉన్నాయి. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం- 2018 ప్రకారం సర్పంచ్, వార్డు సభ్యులకు పోటీ చేసే వారికి అర్హతలకు సంబంధించి మార్గదర్శకాలు జారీచేశారు.

-సర్పంచ్,వార్డు సభ్యులకు పోటీ చేసే వారికి మార్గదర్శకాలు..

-సర్పంచ్, వార్డు సభ్యుడిగా పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ దరఖాస్తు పరిశీలించే నాటికి 21 ఏళ్లు నిండి ఉండాలి.

-గ్రామ పంచాయతీ ఓటరు జాబితాలో విధిగా ఓటరుగా ఉండాలి.

-ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్నా అర్హులే..

-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉద్యోగు లు పోటీ చేయరాదు. ఒకవేళ పోటీ చేయాలనుకుంటే ఆ ఉద్యోగానికి రాజీనామా చేయాలి.

-రేషన్ డీలర్లూ ఎన్నికల్లో పోటీ చేయవచ్చు.

-అంగన్వాడీ ఉపాధ్యాయులు, నీటి వినియోగదారుల సంఘ సభ్యులు పోటీ చేసే వీలు లేదు.

-సహకార సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు పోటీ చేసేందుకు అర్హులు.

-ఆర్టీసీ,సింగరేణి సంస్థల్లో పనిచేస్తున్న వారితో పాటు నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 25 శాతం కన్నా ఎక్కువ పెట్టుబడి కలిగిన సంస్థలు, కంపెనీల మేనేజింగ్ ఏజెంట్లు, మేనేజర్లు,కార్యదర్శులు పోటీ చేయరాదు. కానీ ఆ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు పోటీ చేయవచ్చు. ఇక 25 శాతం కన్నా తక్కువ పెట్టుబడి కలిగిన సంస్థలు, కంపెనీల మేనేజింగ్ ఏజెంట్లు, మేనేజర్లు, కార్యదర్శులు పోటీ చేయవచ్చు.

-అభ్యర్థి తప్పుడు సమాచారం ఇచ్చినా,ఒకవేళ ఎవరైనా ఫిర్యాదు చేసినా దరఖాస్తులో తప్పుడు సమాచారం ఇచ్చినట్లు ధృవీకరిస్తూ న్యాయస్థానంలో ఫిర్యాదు చేస్తారు. అయితే నామినేషన్ తిరస్కరణకు గురికాదు.

-నామినేషన్ లో సూచించిన విధంగా ధృవీకరణ పత్రాలు సమర్పించాలి. లేదంటే పరిశీలన సమయంలో తిరస్కరణపై నిర్ణయం తీసుకుంటారు.

-ప్రతిపాదకుడిగా వ్యవహరించే వ్యక్తి సంతకం ఫోర్జరీ అయితే నామినేషన్ తిరస్కరణ అవుతుంది.

-ఒక్కో అభ్యర్థి ఒకటి నుంచి నాలుగు నామినేషన్ సెట్ల వరకు వేయవచ్చు.

-నామినేషన్లకు అభ్యర్థితో పాటు ప్రతిపాదకుడు, మరో ముగ్గురిని ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోపలికి వచ్చేందుకు అనుమతి ఇస్తారు.

-నామినేషన్ వేసే అభ్యర్థి సంతకం మర్చిపోతే తిరస్కరిస్తారు. నామినేషన్ సెట్ ఒకసారి అప్పగిస్తే మార్పుకు అవకాశం లేదు.

-అభ్యర్థి స్వయంగా సంతకం చేసిన నామినేషన్ ఉపసంహరణ నోటీసును తాను కానీ ప్రతిపాదకుడు కానీ ఎన్నికల ఏజెంట్ కానీ ఇవ్వవచ్చు.

-రిటర్నింగ్ అధికారి నామినేషన్ తిరస్కరిస్తే మరుసటి రోజు సదరు అభ్యర్థి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సబ్ కలెక్టర్ లేదా ఆర్డీవోకు అప్పీలు చేయవచ్చు.

-పోటీ చేసే అభ్యర్థిపై నేరారోపణలు, శిక్ష అనుభవించినా, దోషిగా తేలినా నామినేషన్ తిరస్కరణ అవుతుంది.

-అభ్యర్థులు జాగ్రత్తగా నామినేషన్ దరఖాస్తు పూర్తి చేసి ఒకటికి రెండు సార్లు ధృవీకరించుకుని ఎన్నికల అధికారికి సమర్పించాలి.

-ఓటరు జాబితాలో పేరు,రిజర్వేషన్ వర్గానికి చెందిన వారు అయితే కుల ధ్రువీకరణ పత్రం, డిపాజిట్ చెల్లించిన రసీదు, స్వీయ ప్రకటన పత్రం అందించాలి. అభ్యర్థి స్వయంగా లేదా ప్రతిపాదకుడు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ అందజేయాలి.



# పండ్ల వ్యాపారస్తులు అందరూ ఐక్యంగా ఉండాలి

సంఘ సభ్యులందరి సంక్షేమానికి కృషి చేస్తా

పండ్ల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు షేక్ షమ్మీ



కోదాడ టౌన్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి):

పండ్ల వ్యాపారస్తులు అందరూ ఐక్యంగా ఉండాలని ఆ సంఘం అధ్యక్షులు షేక్ షమ్మీ తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలోని వారి కార్యాలయంలో సభ్యుల సంక్షేమానికి ఆడ పిల్లల వివాహాలకు 5000 రూపాయల చొప్పున ముగ్గురికి 15 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల వ్యాపారస్తులకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో సంఘ సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సహాయం పెంచానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని , నరసింహారావు, సలీమ్ , సైదా, ఎల్లమ్మ సభ్యులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి .. కోదాడ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి

కోదాడ టౌన్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఉన్న డి.ఎస్.పి కార్యాలయంలో బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో నో టు డ్రగ్స్ అనే పోస్టర్ ను కోదాడ డీఎస్పీ ఆర్.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదాడ డీఎస్పీ ఆర్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కోదాడ డివిజన్ వ్యాప్తంగా ఉన్న యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మత్తు పదార్థాల సేవించి ఆ మత్తుతో ఎన్నో కుటుంబాలు చిత్తు అయిపోతున్నాయి అని అన్నారు. ఆ మత్తు వలన విచక్షణ కోల్పోయి ఎన్నో నేరాలకు పాల్పడుతున్నారని ఈ నేపథ్యంలో వారి జీవితాన్ని సైతం కోల్పోతున్నారని వారన్నారు. ఈ మత్తు పదార్థాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని విజ్ఞప్తి చేశారు. కోదాడలో మత్తు పదార్థాలపై వివిధ పాఠశాలలలో అవగాహన కల్పిస్తున్న బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా




విద్యార్థి సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఇంచార్జి నల్ల. అఖిల్ పటేల్, కోదాడ ఉపాధ్యక్షులు హేమంత్ కృష్ణ , సెక్రటరీ స్పందన పాల్గొన్నారు.

# హెూరాహెూరీగా జాతీయస్థాయి క్రీడా పోటీలు

సెయింట్ జోసఫ్స్ సీసీఆర్ విద్యా నిలయంలో 19వ సీఎస్ఏ క్రీడా పోటీలు

కోదాడ టౌన్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి):

?కోదాడ పట్టణంలోని సెయింట్ జోసఫ్స్ సీసీఆర్ విద్యా నిలయంలో నిర్వహించిన 19వ సీఎస్ఏ జాతీయ స్థాయి క్రీడా



పోటీలు రెండవ రోజు గురువారం ఉత్సాహంగా, పోటాపోటీగా జరిగాయి. ప్రిన్సిపాల్ ఆన్ జ్యోతి పర్యవేక్షణలో క్రీడాల కన్వీనర్



సిస్టర్ ఉడుముల ఉడుముల శౌరీలు, కరస్పాండెంట్ సిస్టర్ నక్షత్రం





రెండో రోజు క్రీడలను ప్రారంభించారు. ?సీనియర్, జూనియర్ విభాగాలలో వాలీబాల్, బాస్కెట్‌బాల్, కోకో, కబడ్డీ, త్రోబాల్, అథ్లెటిక్స్‌లోనూ క్రీడాకారులు సత్తా చాటారు. జాతీయ స్థాయిలో ఇటువంటి క్రీడలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, స్నేహభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని క్రీడా కోటాలో ఉద్యోగాలు పొందేందుకు ఎంతగానో ఉపయోగప డతాయని కన్వీనర్ ప్రొవెన్షియల్ మంగళగిరి ఉడుముల శౌరీలు తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ,కర్ణాటక, తమిళనాడు నుంచి వచ్చిన విద్యార్థులు ఒకే వేదికపై తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిం చారు. క్రీడలను చూసేందుకు ప్రేక్షకులు భారీగా పాఠశాలకు తరలిరావడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొన్నది.

# ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపియాడ్

తుంగతుర్తి, నవంబర్ 27,(ప్రజా జ్యోతి):

ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఒలంపియాడును, మరియు ఏడి కిష్ట ను తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల కన్వీనర్ ఎల్లబోయిన కృష్ణవేణి ఆధ్వర్యంలో వివిధ పాఠశాల విద్యార్థులకు గురువారం నిర్వహించారు. ఈ మేరకు ఆంగ్లంలోని గ్రామరు ,ప్యాసేజీలపై 50 మార్కులకు పరీక్ష నిర్వహించగా విద్యార్థులు వి గోపీచంద్, మగ్దూం, భవిష్య ,అర్చన మంచి మార్కులు సాధించారని వీరిని జిల్లా స్థాయికి పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు యం సురేందర్, యాకన్న, తిరుమల్ రెడ్డి , రవికుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి మండలంలో తొలి రోజు 23 సర్పంచ్ నామినేషన్లు దాఖలు

తుంగతుర్తి, నవంబర్ 27,(ప్రజా జ్యోతి)టీ

తుంగతుర్తి మండల లోని 24 గ్రామపంచాయతీ ల సర్పంచుల దరఖాస్తుల స్వీకరణకు తొలిరోజు 23 నామినేషన్లు మరో ఏడుగురు వార్డు సభ్యులు తమ నామినేషన్లు దాఖలు చేశారని ఎంపీడీవో శేషు కుమార్ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మండలంలో 8 గ్రామపంచాయతీ కార్యాలయాల లో నామినేషన్ పత్రాలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో తుంగతుర్తి, తూర్పు గూడెం, గానుగుబండ, వెలుగు పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో వెలుగు పల్లి, కాశీ తండా, సింగారం తండా, కేశవపురం, గొట్టిపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో గొట్టిపర్తి. బాపని బావి తండా, రావుల పెల్లి ఎక్స్ రోడ్ తండా, వెంపటి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెంపటి, రామన్నగూడెం తండా, దేవుని గుట్ట తండా, అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అన్నారం, సంగం, గుడి తండా, బండరామారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బండ రామారం, సూర్య తండా,మంచ తండ, కొత్తగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో కొత్తగూడెం, కర్విరాల, మానాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మానాపురం, ఎనెకుంట తండా, రావులపల్లి గ్రామాలకు సంబంధించిన సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లను ఉదయం పదిగంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంబంధిత అధికారికి అవసరమైన సర్టిఫికెట్లను జత చేసి నామినేషన్ దరఖాస్తు సమర్పించాలని కోరారు.

# పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పరిశీలన

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ఆలేరు నవంబర్ 26 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ నియమావళిలో నామినేషన్ పత్రాలు స్వీకరించాలని నామినేషన్ వేసే ప్రక్రియలో అభ్యర్థులకు ఏమైనా సందేహాలు నివృతి చేసుకోవడానికి హెల్ప్ డెస్క్ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఆంజనేయులు, ఆర్వో మంజుల, ఆర్ ఐ పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు

# బిజెపి కి రాజనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిక




**ఆలేరు నవంబర్ 26( ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు సురేష్, నరేష్ ఐలయ్య బిక్షపతి నరేష్ సత్తయ్య తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు భారతీయ కళా మహోత్సవ్ ను సందర్శించే అవకాశాన్ని కల్పించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తమకు అరుదైన అవకాశం దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థినిలు**

**నల్గొండ జిల్లా నుండి కళా మహోత్సవ్ కు వెళ్లిన 50 మంది విద్యార్థినిలు 9 మంది ఉపాధ్యాయులు**

**ప్రత్యేక బస్సులలో విద్యార్థినిలను కళా మహోత్సవ్ కు పంపించిన జిల్లా కలెక్టర్**

నల్గొండ నవంబర్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి ): చదువే అన్నింటికీ మూలమని, చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన పర్యటనల్లో భాగంగా ఎక్కడికి వెళ్లినా ముందుగా పాఠశాలలను, కేజీబీవీలను



సందర్శించడం అలవాటు. పాఠశాలలను సందర్శించడమే కాకుండా, ప్రత్యేకించి అమ్మాయిల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారిలో ఉన్న విద్యాసామర్థ్యాలను పరిశీలించి వారిని ప్రోత్సహించే విధంగా ప్రశ్నలు, జవాబులు రాబట్టి వారికి చాక్లెట్లు పంపిణీ చేసి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతారు. ఇందులో భాగంగానే పదవ తరగతి లో ఉత్తమ గ్రేడ్ లు సాధించిన విద్యార్థులను తన స్వంత డబ్బులతో విద్యార్థినిలకు ఫ్లైట్లో విహారయాత్రకు పంపించిన విషయం తెలిసిందే. అలాగే ఈనెల 22 నుండి 30 వరకు సికింద్రాబాద్ లోని బొల్లారంలో ఉన్న రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న భారతీయ కళా మహోత్సవ్ కు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలల నుండి 50 మంది విద్యార్థులను పంపించడం జరిగింది. ఈ మేరకు




గురువారం ఆమె జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి విద్యార్థినిలు వెళ్లే ప్రత్యేక బస్సులకు జండా ఊపి పంపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుతోపాటు, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, కలలు , తదితర అంశాల పట్ల అవగాహన కోసం వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, అందుకే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీల నుండి విద్యార్థినిలను ఎంపిక చేసి కళా మహోత్సవ్ కు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి అల్పాహారం, భోజనం, సాయంత్రం స్నాక్స్ వంటివి ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రపతి భవన్ కు వెళ్ళిన విద్యార్థులు అక్కడి రోజ్ గార్డెన్, రాక్, నక్షత్ర, హెర్బల్ ఉద్యానవనాలు, ఫోటో గ్యాలరీ, యోగ జోన్, మ్యూజికల్ ఫౌంటెన్సు ,చిల్డ్రన్స్ పార్క్, 120 ఫీట్ల ఎత్తైన ఫ్లాగ్, 150 సంవత్సరాల టాకింగ్ ట్రీ, తదితరాలను చూసి విద్యార్థులు గొప్ప అనుభూతి పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ఉన్నారు.



# అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైన రావుల కృష్ణయ్య కి ఘన సన్మానం

**పాలకవీడు, నవంబర్ 27(ప్రజా జ్యోతి):**

మారుమూల గ్రామం నుండి జర్మనీలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైన పాలకీడు మండలం ముసివుడ్డు సింగారం గ్రామానికి చెందిన రావుల కృష్ణయ్య ని ఘనంగా సన్మానించిన మండల యువత, గ్రామస్తులు రావుల కృష్ణయ్య హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో విద్యా విభాగానికి చెందిన పరిశోధనకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది ఇన్ డిజినస్ ప్రాక్టీస్ అండ్ క్రియేటివ్ ఇన్స్ట్రక్షన్స్ ఎన్ హాన్సింగ్ సస్టైయిబిలిటీ



వయా స్టోరీ టెల్లింగ్ ఇన్ అయ్యర్ ఎడ్యుకేషన్ అనే శీర్షికతో రూపొందించిన పరిశోధన పత్రం జర్మనీ కమిషన్ ఫర్ యునెస్కో జర్మన్ రెస్టార్స్ కాన్ఫరెన్స్ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైనది మారుమూల గ్రామం నుండి అంతర్జాతీయ అవార్డుకు ఎంపిక కావడంతో గ్రామస్తులందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పెరుమాళ్ళ సతీష్ బోయ బోయిన బిక్షం, సైదులు, రావులకోటయ్య, కాశయ్య, బన్నీ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు కస్టర్లు గా నడిగూడెం మండలం.

**నడిగూడెం, నవంబర్ 27, ప్రజా జ్యోతి:**

డిసెంబర్ 14 - 2025 న రెండవ విడత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలో ఎన్నికలు జరిగే 16 గ్రామ పంచాయతీలు, 148 వార్డులకు గాను గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ లు స్వీకరించేందుకు నడిగూడెం మండలంలో 5 క్లస్టర్ గ్రామాలను ఎన్నికల నామినేషన్ కేంద్రాలుగా ఎంపిక చేసినట్లు ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు.గురువారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ నడిగూడెం క్లస్టర్ లో నడిగూడెం, బృందావనపురం వేణుగోపాలపురం గ్రామాలలో పోటీ చేసే అభ్యర్థులు నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో, కరివిరాల క్లస్టర్ పరిధిలో కరివిరాల, కేశవాపురం,కాగిత రామచంద్రపురం, గ్రామాలలో పోటీ చేసే అభ్యర్థులు కరివిరాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో, సిరిపురం క్లస్టర్ పరిధిలో సిరిపురం, వల్లపురం, నారాయణగూడెం, గ్రామాలలో పోటీ చేసే అభ్యర్థులు సిరిపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఏక్లాస్ కాన్ పేట క్లస్టర్ పరిధిలో ఈకే పేట,ఈకే పేట తండ,తెల్లబెల్లి, రామాపురం గ్రామాల్లో పోటీ చేసే అభ్యర్థులు ఏక్లాస్ ఖాన్ పేట గ్రామ పంచాయతీలో చాకిరాల క్లస్టర్ పరిధిలో చాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం గ్రామాలలో పోటీ చేసే అభ్యర్థులు చాకిరాల గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నవంబర్ 30, డిసెంబరు 1, 2 తేదీలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు తమ నామినేషన్లు దరఖాస్తులను సమర్పించుకోవాలని ఎంపీడీవో తెలిపారు.



## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**చౌటుప్పల్, నవంబర్ 27 ( ప్రజా జ్యోతి )**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లో విశేష స్పందన పొందుతున్నాయని, వాటికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. ఎల్లంబావి గ్రామానికి చెందిన కేమా దత్తాత్రేయ, శ్రీహరి, శ్రీకాంత్, మేకల యాదగిరి, యశ్వంత్ గురువారం చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పీటీసీ చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ
ప్రజల మనస్సుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వాసాన్ని



నెలకొల్పిందన్నారు . గ్రామీణ స్థాయి నుంచే నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడం దీని నిదర్శనమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్లం బావి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంది రవికాంత్ రెడ్డి, మండల నాయకుడు తోర్పునూరు లింగస్వామి, పాలాది బిక్షపతి, బడుగు అశోక్, అజయ్, రాఘవేంద్ర, మధు, రాజశేఖర్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పార్టీల మధ్య పొత్తులు లేనట్టేనా..?

### పొత్తులు కుదుర్చుకునే సమయం పార్టీలకు దొరకలేదా..!

### అన్ని పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం..!

### మునుగోడు నియోజకవర్గంలో ఐదు మండలాలలో ప్రారంభమైన నామినేషన్ల పర్వం

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 27, (ప్రజాజ్యోతి) : గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల మధ్య ఎన్నికల పొత్తులు లేనట్లుగానే తెలుస్తుంది. మొదటి విడత ఎన్నికల నామినేషన్లు ప్రారంభమైన ఇప్పటికీ ఏ పార్టీల మధ్య పొత్తుల అవగాహన కుదరన్నట్టుగా తెలుస్తుంది. పార్టీ బీఫాములు ఇవ్వకుండా అంతర్గతంగా పార్టీల మధ్య ఎన్నికల పొత్తులు కుదుర్చుకునే అవకాశాలే ఎక్కువగా ఉంటుంటాయి. గతంలో భావించినట్లుగా ప్రస్తుతానికి అవగాహన కుదరకుండా నామినేషన్లను ఎవరికి వారే అభ్యర్థులతో నామినేషన్లను వేయనున్నట్లుగా తెలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచిందే తడవుగా గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని ముందుకు రావడంతో గ్రామాలలో ఎన్నికల సందడి ప్రారంభమైంది. ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణకు సమాచారం ఇవ్వడంతో ఎన్నికలు నిర్వహించడానికి కమిషన్ ముందుకు వచ్చి ఎన్నికలను ప్రారంభించింది. గత రెండేళ్లుగా ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇవ్వలేదు. ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణకు ఎక్కువ సమయం ఇవ్వకపోవడంతో అభ్యర్థులు కొంత అయోమయంలో ఉన్న పట్టణాలలో ఎక్కువమంది అభ్యర్థులు గ్రామాల బాట పట్టారు. దీనితో ఎన్నికలలో పోటీ చేసే ఆశావాహులంతా గ్రామాలలో సందడి చేస్తున్నారు. రాజకీయ పార్టీల నాయకులు, ఇండిపెండెంట్ గా పోటీ చేసే అభ్యర్థులు గ్రామాలలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ముందుకు వస్తున్నారు. మునుగోడు నియోజకవర్గంలో మొదటి విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. నియోజకవర్గంలోని చండూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న మునుగోడు, చండూరు ,మర్రిగూడెం, నాంపల్లి, గట్టుప్పల్ మండలాలలో మొదటి విడత నామినేషన్ల పర్వం నేడు ప్రారంభమైంది. దీనితో సర్పంచ్ పదవులను ఆశిస్తున్న ఆశావాహులంతా రిజర్వేషన్ల వారీగా గ్రామాలలో సందడి చేస్తున్నారు.

## పార్టీల మధ్య ఎన్నికల పొత్తులు లేనట్లేనా..

ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ ఎక్కువ సమయం ఇవ్వకపోవడంతో గతంలో ఆశించినట్లుగా పార్టీల మధ్య ఎన్నికల పొత్తులు లేనట్లుగానే రాజకీయ నాయకులు భావిస్తున్నారు. ఎవరికి వారే నామినేషన్లను వేయడానికి పార్టీలు తమ అభ్యర్థులను రంగంలోకి దించాలని నిర్ణయించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్ పార్టీలో పొత్తులో భాగంగా ఓట్ల బదిలీ చేసుకున్నాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సిపిఐ పార్టీ తమ ఓట్లను ఒప్పందంలో భాగంగా బదిలీ చేసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కలిసి పని చేయనున్నట్లుగా గతంలో నాయకులు



ప్రకటించారు. కానీ ఎన్నికల ముందు ఎమ్మెల్యే స్థాయిలో జరగాల్సిన పొత్తుల చర్చలు నేటికీ జరగకపోవడంతో సిపిఐ పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేయాలని నిర్ణయించినట్లు ఆ పార్టీ సమావేశం లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్ ప్రకటించారు. ఇక సిపిఎం పార్టీ గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీతో ఎన్నికల అవగాహన చేసుకుని పోటీ చేశారు. ప్రస్తుతం సిపిఎం పార్టీ ఏ పార్టీతోను అవగాహన చేసుకోలేదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాసచారి వివరించారు. ప్రస్తుతానికి తటస్థంగా ఉంటూ అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని వివరించారు. బిజెపి పార్టీ సైతం అన్ని గ్రామ పంచాయతీలలో తమ అభ్యర్థులను నిలబెట్టనున్నట్లుగా ఆ పార్టీ నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరు వీరారెడ్డి ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీ సైతం ఏ పార్టీతోనూ అవగాహన పెట్టుకోకుండా అన్ని స్థానంలో పోటీ చేసే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు వివరిస్తున్నారు. ఇప్పటికైతే అన్ని పార్టీలు తమ అభ్యర్థులను ఎవరికి వారే ఎన్నికల్లో పోటీ చేస్తాయని వివరిస్తున్నారు. నామినేషన్లు వేశాక పార్టీల మధ్య అభ్యర్థుల ను బట్టి అవగాహన కుదిరే అవకాశం ఉందని తెలుస్తుంది.

# రాజకీయ పార్టీల ముసుగులో కాంగ్రెస్ జెండా దిమ్మల కూల్చివేత.. పోలీసులకు ఫిర్యాదు కేసు నమోదు

## సంఘటన స్థలాన్ని సందర్శించిన కాంగ్రెస్ నేతలు



**చౌటుప్పల్ నవంబర్ 27 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామ చౌరస్తాలో, తూప్రాన్ పేట్ గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మలను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. కొన్ని రాజకీయ పార్టీల ముసుగులో పథకం ప్రకారం బుధవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో పెద్ద సుత్తితో జెండా దిమ్మలను ధ్వంసం చేశారని, తెలంగాణ జాగృతికి సంబంధించిన కార్యకర్తలు ఈ దారుణానికి పాల్పడినట్లుగా తెలిసిందని, దీనిపై విచారించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనతో స్థానికంగా రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. దిమ్మలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అని ఇంద్రసేనారెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం కాంగ్రెస్ నాయకులు ఘటనాస్థలానికి చేరుకుని దిమ్మల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తదితరులు మాట్లాడుతూ దిమ్మలను కూలగొట్టడం రాజకీయ అక్రమాలకు నిదర్శనమని,



దుండగులను పట్టుకుని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఇటువంటి ఘటనలు గ్రామాల్లో ఉద్రిక్తతలను పెంచుతున్నాయని, ప్రజాస్వామ్య విలువలకు హానికరమని నాయకులు వ్యాఖ్యానించారు. ప్రజల మద్దతుతో నిజాయితీగా పోటీ చేయాల్సిన సమయంలో దిమ్మలు కూలగొట్టడం హేయమైన చర్య అని వారు పేర్కొన్నారు.

# నాంపల్లి మండలంలో తొలిరోజు 27 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు



**నాంపల్లి,నవంబర్,27(ప్రజాజ్యోతి)**

:మండలంలో 32 గ్రామపంచాయతీలకు సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థులు గురువారం తొలి రోజు 27 మంది,16మంది వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు చేసినట్లు నాంపల్లి మండల ఎంపీడీవో రామకృష్ణ శర్మ పేర్కొన్నారు. నాంపల్లి 02, వడ్డేపల్లి 02', చల్లవానీకుంట 02, పెద్దాపురం 02, దామెర 01, రాందాస్ తండా 01, నేరెళ్ళపల్లి 03, మహమ్మదాపురం 01, గానుగుపల్లి 02, గట్లమల్లేపల్లి 01, కేతపల్లి 01,రేవల్లి 01, ముష్టిపల్లి 01,రాజ్య నాయక్ తండా 01, బండ తిమ్మాపురం 01, ఫకీర్ పురం 02, తుంగపాడు 02, మల్లపురాజు పల్లి 01 నామినేషన్లు దాఖలు అయినట్టు తెలిపారు.18గ్రామ పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేయగా,14 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు కాలేదన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్స్ ప్రక్రియ పరిశీలన

నాంపల్లి,నవంబర్,27(ప్రజాజ్యోతి):మండలంలో గ్రామ పంచాయితీ ఎన్నికల నామినేషన్స్ తొలి రోజు నేపథ్యంలో



దేవరకొండ డిఎస్పి ఎ%శీ%.వి శ్రీనివాస రావు , నాంపల్లి సర్కిల్ సీ.ఐ డి. రాజు, మరియు నాంపల్లి ఎస్.ఐ కె. లింగారెడ్డి మండల పరధిలో గల నామినేషన్స్ పరిశీలనను సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా దేవరకొండ డిఎస్పీ ,బందో బస్తు సిబ్బందికి తగు సూచనలు సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమ, నిబంధనలు పాటించాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని మండల ప్రజలకు సూచించ నైనది.

### చింతపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీలో చేరికలు

చింతపల్లి నవంబర్ 27 (ప్రజాజ్యోతి)మండలంలోని చాకలిశేరిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ చెందిన 20 కుంటుంబాలు గురువారం ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీలో చేరినవారు పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి బొల్లగోని మల్లమ్మ



జంగయ్య గౌడ్,మండల నాయకులు కేసగోని వెంకటేష్ గౌడ్,గడిగా లింగం గౌడ్,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగడాల రామకృష్ణ.పార్టీలో చేరివారుకేసగోని యాదయ్య,పగడాల జంగయ్య,పగడాల సైదులు,కేసగోని మల్లేష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ కు ఓటు అడిగే హక్కు లేదు...ఒంటెద్దు నరసింహారెడ్డి

**గరిడేపల్లి,నవంబర్ 27(ప్రజా జ్యోతి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు.గరిడేపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి అవినీతి కాంగ్రెస్ పై ప్రజలకు వివరించి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీకి అవినీతి మీద ఉన్న దృష్టి పరిపాలన మీద లేదని విమర్శించారు.తెలంగాణ వ్యతిరేకి మోడీ,తెలంగాణకు శాశ్వత వ్యతిరేకి చంద్రబాబు,తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి,ముగ్గురు కలిసి నీటి మీద కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న తెలంగాణ వ్యతిరేక పనులను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని సరైన సమయంలో తగిన రీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.మండలంలోని 33 గ్రామ పంచాయతీల లో ఐదు గ్రామపంచాయతీలకు చెందిన అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలిపారు.మండలంలోని కుతుభిషాపరం,ఎల్బీనగర్, రామచంద్రపురం, కోదండరామపురం, కొండాయిగూడెం లో సర్పంచ్ అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, కే ఎల్ ఎన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి,మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి,మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు,పెండెం వీరయ్య గౌడ్, పెండెం వెంకట రాములు గౌడ్, మాజీ సర్పంచ్ లు కీతా



రామారావు,కర్నాటి నాగిరెడ్డి, బానోతు వెంకటేశ్వర్లు,నల్లపాటి భాస్కర్,బొలిశెట్టి సుధీర్,పంగ వీరస్వామి,మండల నాయకులు కుక్కునూరు అంజయ్య,రేపూరి వీరస్వామి,తెల్లబాటి నరేష్,మాజీ ఎంపీటీసీలు కడియం స్వప్న, స్రవంతి శోభన్ బాబు,ఎల్లావుల వెంకటేశ్వర్లు,కడప ఇసాక్,సింగిల్ విండో డైరెక్టర్లు హేమ్లా నాయక్, పెండెం ధనయ్య గౌడ్,నట్టే సైదయ్య,బండ వెంకట నర్సిరెడ్డి, సందీప్ నాయక్,సతీష్ రెడ్డి,షేక్ గులాం,కానుగు నగేష్,బండ్ల గోపాల్,చిట్యాల లింగయ్య,పిట్ట నరసయ్య,సతీష్ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కైలాష్ నేత పై కక్షసాధింపు మానుకోవాలి

## కోమటిరెడ్డి బి సీ సమాజానికి క్షమాపణ చెప్పాలి

## అణచివేత అధికమైతే,తిరుగుబాటు తీవ్రమవుతుంది

## రాజకీయాల్లో విమర్శలు సహజం

## బి సి జే ఏ సి జిల్లా చైర్మన్ మునాస్ ప్రసన్న కుమార్

**నల్లగొండ నవంబర్ 27 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షులుగా నియామకమైన పున్నా కైలాస నేతపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నల్లగొండ జిల్లా చైర్మన్ ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ జిల్లా బీసీ జేఏసీ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్న గంగపుత్ర భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన పున్నా కైలాస్ నేత పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్యమంత్రికి రాసిన లేఖను తక్షణమే వెనక్కి తీసుకొని బీసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో ఉండి తెలంగాణ కొరకు జైలుకెళ్ళినటువంటి యువ నాయకుడు కైలాష్ నేత అన్నారు. విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యల పైన అనేక పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాల కోసం గత 15 సంవత్సరాలుగా ఎన్నో ఉద్యమాలలో క్రీయాశీలకంగా పాల్గొంటూ,పార్టీ కి విధేయుడిగా ఉన్న పున్న కైలాష్ నేత యొక్క పోరాట పటిమని గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగిందన్నారు. దీన్ని జీర్ణించుకోలేని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో పార్టీ ప్రయోజనాల ధృష్ట్యా చేసిన విమర్శను మళ్లీ ప్రస్తావనకు తీసుకువచ్చి ఇతను డిసిసి అధ్యక్ష పదవికి అనహర్హుడు అని చెప్పి రాష్ట్ర ముఖ్యమంత్రి కి లేఖ రాయడం విడ్డూరం అన్నారు. దీన్ని బిసి సంఘాలుగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ జేఏసీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు మాట్లాడుతూ.. బహుజన వర్గాలపై అణచివేత అధికం అయితే తిరుగుబాటు తీవ్రమవుతుందని వారన్నారు. ఇదే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆధిపత్య వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు అనేకమార్లు పరస్పరం దుమ్ము ఎత్తిపోసుకున్న దాఖలాలు లేకపోలేదు అన్నారు. వారికి అవి పరిపాటిగా మారిపోయాయి అన్నారు. బహుజన బిడ్డ అయిన పున్నా కైలాష్ నేత చేసిన విమర్శలు మాత్రం భూతద్దంలో పెట్టి చూస్తున్నారని ఇది ముమ్మాటికి బహుజన వర్గాల పట్ల వివక్షతనేనని వారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీకి కాదని బిజెపి తరఫున పోటీ చేస్తున్న తన సోదరునికి పరోక్షంగా మద్దతిస్తున్న క్రమంలో, ఆనాడు డాక్టర్ చెరుకు సుధాకర్ ని నానా బూతులు తిడుతూ చంపుతానని బెదిరించిన క్రమంలో కైలాష్ నేత సందర్భోచితంగా మాట్లాడిన మాటలే తప్ప వెంకట్ రెడ్డిని వ్యక్తిగతంగా చేసిన విమర్శ కాదన్నారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు,శాశ్వత మిత్రులు ఉండరని విలువలతో ఆదర్శవంతమైన రాజకీయాలు భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై ఉందన్నారు. వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సమానత్వంతో కూడిన సామాజిక న్యాయం అందిస్తదని తెలంగాణ సమాజం భావించిందని ఆ వైపుగా రాజకీయాలు కొనసాగించాలని హితవు పలికారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే అధిష్టానం దగ్గర కొట్లాడి నాలుగైదు కార్పొరేషన్ లు తన అనుచరులకు ఇప్పించుకోవచ్చు అన్నారు. వివక్షతలు మాని సమన్వయంతో సర్దుబాటుతో రాజకీయాలు చేయాలన్నారు. బీసీ విద్యార్థి జేఏసీ జిల్లా చైర్మన్ ఐతవోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో అలేరు,రిజర్వుడు స్థానాలు మినహిస్తే అన్ని ఎమ్మెల్యే స్థానాలు ఆధిపత్య కులాలకే ఇచ్చారన్నారు. బీసీ బిడ్డకు జిల్లా అధ్యక్ష పదవి దక్కితే కూడా ఓర్వలేకపోవడం బీసీల ఆత్మగౌరవాన్ని కించరపరచడమేనన్నారు. గత దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీలోనే కైలాష్ నేత కొనసాగుతూ తన భుజాల మీద వేసుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేసాడన్నారు. ఎంతోమంది ఎన్నో రాజకీయ అవకాశాలు కల్పిస్తామని అన్నా కూడా పార్టీ మారకుండా పార్టీ లైన్లో తూచా తప్పకుండా పాల్గొన్నటువంటి వ్యక్తి పున్న కైలాష్ నేత అన్నారు. మరి అలాంటి వ్యక్తికి సమర్థుడైనటువంటి వ్యక్తికి ఒక పదవి ఇవ్వాలని అధిష్టానం ఇవ్వడం జరిగింది. దీన్ని జీర్ణించుకోలేని మంత్రిగారు ఈ విధంగా చేయడం ఎంతవరకు అని కరెక్ట్ అని చ ప్రశ్నించారు. గత 25 సంవత్సరాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎంతోమంది వెంకట్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేశారు,ఎన్నో ఇబ్బందులు పడ్డారు,ఎవరిని కూడా మీరు ఆదరించడం జరగలేదన్నారు. ఈరోజు మీ ఆధ్వర్యంలో ఎవ్వరికి కూడా పదవులని ఇప్పించిన చరిత్ర లేదన్నారు. మీ అవసరాలకి కేవలం ఎన్నికల ముందల వాడుకొని ఎన్నికల తర్వాత దగ్గర రానీయకుండా చేయడం నైజంగా మారిపోయిందన్నారు వీటన్నింటిని ప్రజలు,మీ అనుచరులు గమనిస్తున్నారన్నారు. కోమటిరెడ్డి తక్షణమే విలేకరుల సమావేశం పెట్టి బీసీ సమాజానికి ఉన్న కైలాష్ నేతకు క్షమాపణ చెప్పాలన్నారు. పున్న కైలాష్ నేతని కలుపుకొని పని చేయాలని డిమాండ్ చేసారు. లేనియెడల మిమ్మలని బీసీ ద్రోహిగా ప్రకటించి నల్గొండ జిల్లాలో మీ యొక్క ఆగడాలకు అంతం పలుకుతామన్నారు. రాబోయే రోజుల్లో బీసీలు మేమెంతో మాకు అంత వాటా అన్ని వర్గాల ప్రజలని అన్ని రంగాలలో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో రిజర్వేషన్ల కొరకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని,అన్ని రాజకీయ పార్టీలు ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా అయితే జిల్లా అధ్యక్షులను కేటాయించిందో రాబోయే ఎన్నికల్లో ఎలాంటి ఎన్నికలు అయినా సరే అదేవిధంగా సీట్లు కేటాయించాలని అప్పుడే బీసీలకు న్యాయం చేసిన వారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జేఏసీ ప్రదానకార్యదర్శి గజ్జి అజయ్ యాదవ్,కో ఆర్డినేటర్ చెన్నూరి భరద్వాజ్ యాదవ్,వైస్ చైర్మన్లు చిలకరాజు సతీష్‌కుమార్,మార్గం సతీష్‌కుమార్, కన్వీనర్ కర్నాటి యాదగిరి, చిలకరాజు చెన్నయ్య, దుడ్డు కృష్ణమూర్తి, పట్టణ యూత్ జేఏసీ చైర్మన్ మల్లెబోయిన సతీష్ యాదవ్, జేఏసీ సంయుక్త కార్యదర్శి అనంత నాగరాజుగౌడ్, చీరబోయిన వెంకన్న, కల్లూరి సత్యనారాయణగౌడ్, అంబటి శివ, పులిపాటి జీవన్, బాతుక సతీష్ యాదవ్ యోగానంద్ తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు

## స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు

## సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ నవంబర్ 27 ( ప్రజా జ్యోతి)**

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో నామినేషన్ కేంద్రాల అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పకడ్బందీగా బందోబస్తు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా అన్ని భద్రతాపరమైన ఏర్పాట్లు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలని పాటించాలని, ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే సోషల్ మీడియా పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం, ప్రత్యర్థులపై దుష్ప్రచారం, ఉద్రిక్తతకు దారితీసే పోస్టులు పెట్టడం మరియు ఫార్వార్డ్ చేయడం లాంటి కార్యక్రమాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల సెంటర్స్ లో నామినేషన్ చేయు అభ్యర్థులు ఈ క్రింది సూచనలు పాటించాలని తెలిపారు. అభ్యర్థి తో పాటు ఇద్దరు ప్రపోజర్లు మాత్రమే నామినేషన్ కార్యాలయంలోకి అనుమతి. ర్యాలీలు, గుంపులు, కాన్వాయ్ పూర్తిగా నిషేధం. 100 మీటర్ల లోపల



పార్కింగ్ నిషేధం. అభ్యర్థి ఒక్కరి వాహనానికి మాత్రమే అనుమతి. నామినేషన్ సెంటర్ లో మొబైల్ ఫోన్స్, వీడియో రికార్డింగ్ నిషేధం. సౌండ్ బాక్స్, డి జె లు నామినేషన్ కేంద్రం వద్ద పూర్తిగా నిషేధము. ప్రచార వాహనాలు, మైక్సెట్స్ వాడాలంటే ముందస్తుగా స్థానిక ఎం ఆర్ ఓ అనుమతి తప్పనిసరి. పార్టీ జెండాలు,బ్యానర్లు, మైక్ సెట్లు తీసుకురావద్దు. డబ్బు,మద్యం,గిఫ్ట్ల కేంద్రానికి తీసుకురాకూడదు. అభ్యర్థులు మరియు ఫాలోవర్లు శాంతియుతంగా ప్రవర్తించాలి ఉల్లంఘనపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నామినేషన్ రోజు ఎం సి సి మార్గదర్శకాలు, బందోబస్తు నియమాలు అభ్యర్థులు, కార్యకర్తలు తప్పక పాటించాలి అని జిల్లా ఎస్పి తెలిపారు.

# దిమ్మల ధ్వంసం.. ప్రజాస్వామ్యం పై దాడి

## దోషులను గుర్తించి చర్యలు తీసుకోవాలి : నిరంజన్ గౌడ్



**చౌటుప్పల్, నవంబర్ 27 ( ప్రజా జ్యోతి )**


చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం, తూప్రాన్ పేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మలను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చిన ఘటనను బీఆర్ఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. చౌటుప్పల్ బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ దిమ్మలను ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు. దోషులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు ఉన్నప్పటికీ, వాస్తవాలు నిర్ధారించకుండా బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. బీఆర్ఎస్ పై ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, చిన్నం బాలరాజు గౌడ్, బచ్చ రామకృష్ణ, రమనగోని రఘు, జయేందర్ రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, మెట్టు మహేందర్ రెడ్డి, కొయ్యలగూడెం వెంకటేష్, వల్లందాస్ సతీష్, బాతరాజు యాదగిరి, సూర్కంటి శంకర్ రెడ్డి, ముడికొండ వెంకటేశం, సిగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

**- ఎస్ ఐ. బండి సాయి ప్రశాంత్**

**హాలియా,నవంబర్27(ప్రజా జ్యోతి)**

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని హాలియా ఎస్ ఐ బండి.సాయి ప్రశాంత్ తెలిపారు.గురువారం రాత్రి పంచాయతీ ఎన్నికల అనుముల నేపథ్యంలో మండలంలోని యాచారం గ్రామంలో ఎన్నికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు అశాంతి కలగనీయరాదని ఓటర్లు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రానికి విచ్చేసి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఎన్నికల్లో అక్రమ మద్యం,డబ్బు పంపిణీ చేయడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యాదయ్య,పలువురు గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి

## సి డబ్ల్యూ సి ఐ సి డి ఎస్ ఆధ్వర్యం లో ఆశ్రిత ప్రోగ్రాం

**నల్లగొండ నవంబర్ 27 (ప్రజా జ్యోతి )**

18 సంవత్సరాల లోపు అమ్మాయిలకి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని డీఎస్పీ శివరాం రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నిర్మూలన కై కృషి చేయాలని ఆయన తెలిపారు.








బాల్యవివాహాల నిరోధం కోసం ఏర్పాటు చేసిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా, బాల్య వివాహాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు గురువారం నల్గొండ పట్టణ కేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సి డబ్ల్య సి, ఐ సి డి ఎస్ ఆధ్వర్యం లో బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కుల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా డీఎస్పీ శివరాం రెడ్డి పాల్గొని మాట్లాడారు. బాలల హక్కుల ను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ఆయన తెలిపారు, బాల్యంలో వివాహాలు చేసుకోవడం ద్వారా కలిగే నష్టాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పోక్సో చట్టాల గురించి అవగాహన కల్పించారు. పరిసరాలలో ఎవరైనా బాల్యవివాహాలు చేస్తున్నట్లు ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారు. అనంతరం బాలల హక్కులను కాపాడడం, బాల్య వివాహాలను అరికట్టడం పై విద్యార్థుల తో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, సి డబ్ల్యూ సి చైర్మన్ కృష్ణయ్య, ఐ సి డి ఎస్ ఇంచార్జ్ గణేష్, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచులుగా బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

## కేంద్రం నిధుల కోసమే రాష్ట్రం ఎన్నికల నిర్వహిస్తుంది

## బిజెపి రాష్ట్ర నాయకుడు దోనూరు వీరారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 27, (ప్రజాజ్యోతి) : గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డి కోరారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం బిజెపి కార్యకర్తల అత్యవసర సమావేశం మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుందని వివరించారు. అన్ని గ్రామాలలో బిజెపి అభ్యర్థులను నిలబెట్టాలని సూచించారు. కేవలం కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇచ్చే నిధుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల ఎన్నికలను నిర్వహిస్తున్నదని విమర్శించారు. బిజెపి కార్యకర్తలు ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని అన్ని గ్రామాలలో బిజెపి అభ్యర్థుల నిలిపి గెలిపించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, జిల్లా నాయకులు భాస్కర నరసింహ, వంగరి రఘు, దాసోజు వెంకటాచారి, ఆత్మూరి రాములు, తంగళ్ళ సత్తయ్య, నందగిరి జగత్ కుమార్, కుకుడాల మహేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లు బండమీది కిరణ్, చిలివేరూ వెంకటేష్,



ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి, కట్కూరి లక్ష్మీ వెంకటేష్, ఎలిజాల శ్రీను, సుర్వి వెంకటేష్, నాయకులు జక్కర్తి నరసింహ నరి లక్ష్మినరసింహ, కోడూరు బీరప్ప, గుండె మల్లేష్, సంగిశెట్టి లక్ష్మినారాయణ, బద్దం యాదయ్య, వంటల గణేష్, సుర్వి లింగస్వామి, ముత్యాల లింగస్వామి, సుర్వి వెంకటేష పాల్గొన్నారు.



# చండూరు మండలంలో మొదలైన నామినేషన్

చండూరు నవంబర్ 27 ( ప్రజా జ్యోతి)

చండూరు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా గురువారం చండూరు మండలంలో నామినేషన్లు మొదలైనవి. అందులో భాగంగా చండూరు మండలంలో 19 గ్రామ పంచాయతీలకు గాను 6 కస్టర్లను ఏర్పాటు చేసి రిటర్నింగ్ అధికారుల ద్వారా నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది. అందులో భాగంగా మండలంలోని ఇడికూడ గ్రామానికి చెందిన జనరల్ మహిళ కదారి ధనమ్మ భర్త లక్ష్మయ్య, అదే గ్రామానికి చెందిన పంతంగి లక్ష్మీ ప్రసన్న భర్త యాదగిరి లు మొదటిరోజు







తమ నామినేషన్ పత్రాన్ని బోడంగిపర్తి క్లస్టర్ లో రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్లు దాకాలు చేయడం జరిగింది. అదేవిధంగా మండలంలోని పుల్లెంల క్లస్టర్లలో 6 సర్పంచ్ అభ్యర్థులు, 2 రెండు వార్డు సభ్యులు, అందులో భాగంగా పుల్లెంల గ్రామానికి 3 సర్పంచ్ అభ్యర్థులు, ఇద్దరు వార్డు సభ్యులు అందులో బీసీ జనరల్ అభ్యర్థి బొడ్డు సతీష్ గౌడ్ తమ నామినేషన్ను రిటర్నింగ్ అధికారికి అందించడం జరిగింది. అదేవిధంగా నెర్మట గ్రామ సర్పంచ్ కు 1 నామినేషన్, కొండాపురం గ్రామ సర్పంచ్ కు 2 నామినేషన్లు అందించడం జరిగింది. కస్తాల క్లస్టర్ లో పడమటితాళ్ళ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి గాలంక రాంబాబు, కస్తాల గ్రామంలో ఒక వార్డు సభ్యులు, గుండ్రపల్లి గ్రామ క్లస్టర్ లో చొప్పరి వారి గూడెం గ్రామానికి చెందిన ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు చొప్పరి రాజు, చొప్పరి వెంకన్న, చామలపల్లి గ్రామానికి సర్పంచ్ అభ్యర్థులుగా ముదిగొండ రామాంజనేయులు, కాటం రవి అదే విధంగా వార్డు సభ్యులు గ్రామానికి ఒకటి చొప్పున మూడు వార్డులకు, బంగారిగడ్డ క్లస్టర్ లో సర్పంచులకు తుమ్మలపల్లి గ్రామం నుండి ఇద్దరు గజ్జల శ్రీనివాస్ రెడ్డి, గున్ రెడ్డి సంజీవరెడ్డిలు, ఇద్దరు వార్డు సభ్యులు, ధోని పాముల క్లస్టర్ లో సర్పంచ్ అభ్యర్థులు 10 మంది నామినేషన్లు అందించారు. ధోని పాముల గ్రామం నుండి తిప్పర్తి జంగమ్మ భర్త రాములు, దోటి లింగమ్మ భర్త బిక్షమయ్య, పడసనబోయిన ఈశ్వరమ్మ భర్త యాదయ్య, దాసరి అలివేలు భర్త స్వామి, పడసనబోయిన ధనలక్ష్మి భర్త పాండురంగం, వార్డు సభ్యులకు గాను 5 నామినేషన్లు, తిమ్మారెడ్డి గూడెం నుండి సర్పంచ్ అభ్యర్థులు ఇద్దరు కొండారెడ్డి అనిత భర్త మల్లిరెడ్డి పుష్పలత భర్త వెంకటరెడ్డి, జోగి గూడెం గ్రామానికి 6 సర్పంచ్ అభ్యర్థులు వట్టి శ్రీనివాస్ ,చొప్పరి యాదయ్య, ఆలేటి యాదయ్య, వార్డు సభ్యులకు గాను 6 తమ తమ నామినేషన్లు రిటర్నింగ్ అధికారికి అందించడం జరిగింది.

# స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ ఓడితేనే, ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతాయి

## సూర్యాపేటలో జరగనున్న దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలి ఒంటెద్దు నరసింహారెడ్డి

మఠంపల్లి నవంబర్ 27 (ప్రజాజ్యోతి)

మఠంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయినా నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి... పాల్గొన్న సీనియర్ నాయకులు కేవిఎన్ రెడ్డి,మన్నెం శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ జగన్ నాయక్ పాల్గొని ఈ సందర్భంగా ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే ప్రజలకి అన్ని పథకాలు అద్దుతాయి.వడ్లకి బోనస్ కావాలన్నా, ఆరు గ్యారెంటీలు అమలు కావాలన్నా,కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే అన్ని పథకాలు అమలు అవుతాయని,వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని ప్రజలని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత కనీసం ఒక్క పథకాన్ని కూడా సరైన పద్ధతిలో అమలు చేయకుండా ప్రజలని తీవ్ర స్థాయిలో ఇబ్బంది పెదుతుందని అన్నారు.కెసిఆర్ చచ్చుడు తెలంగాణ ఒచ్చుడో అని రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఏకైక మహనీయుడు మాజీ సీఎం కేసీఆర్ అని అన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని ఏలుతున్న వ్యక్తి తెలంగాణ రాష్ట్రానికి పూర్తి వ్యతిరేకి అని ఆరోపించారు.నాడు జై తెలంగాణ



అనని వ్యక్తి నేడు సీఎంగా ఉన్నాడని.తెలంగాణ నీటి వాటాన్ని అడ్డుకున్న వ్యక్తి ప్రస్తుతం రేవంత్ రెడ్డికి అడ్వైజర్ గా ఉన్నారని అన్నారు.అధికార మదంతో అక్రమ కేసులు పెట్టిస్తూ అమాయకులని ఇబ్బంది పెదుతున్న కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయిలో కర్రు కాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఓటు అడిగేటప్పుడు, యూరియా



కొరతని గుర్తుచేయాలని అన్నారు.పోయినసారి వడ్ల కొనుగోలు బోనస్ ని గుర్తు చేయాలని అన్నారు.ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పూర్తిస్థాయిలో వ్యతిరేకత ఎదురవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కు త్వరలో కార్యరూపం

## హైదరాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్

హైదరాబాద్,

చెన్నై- హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేదికను దక్షిణ మధ్య రైల్వే తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది.తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్‌ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది.సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు.దక్షిణాది ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాల్లో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌గా ఉంది. భూసేకరణపై జాప్యాన్ని నివారించేందుకు త్వరగా స్థలాల ఖరారు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

# వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

హైదరాబాద్,

తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ%-%వాయువ్య దిశలో కదిలి మరింతగా బలపడనుంది. మధ్య బంగాళాఖాతానికి చేరే క్రమంలో బలహీనపడనుంది. అటు బుధ, గురువారాల్లో వాయుగుండం దిశపై మరింత స్పష్టత లభించే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే శ్రీలంక%-%నైరుతి బంగాళాఖాతం పరిసరాల్లో మరొక అల్పపీడనం ఏర్పడింది. బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. తర్వాతి 24 గంటల్లో ఇది కూడా వాయుగుండంగా బలపడే ఛాన్స్ ఉందన్నారు.